VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 39 | విజయవాడ 20—5—1967 శనివారం | 6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

నిర్దిష్ట కార్యక్రమం ప్రాతిపదికపై సకల అభ్యుదయ శక్తుల ఐక్యత

పెట్టుబడిదారీపంథాపై ఆధారపడ్డ కాంగ్రెస్‌ను ఓడించడానికిదే మార్గమని శ్రీడాంగే ఉద్ఘాటన

ఉత్పత్తి, పంపిణీ సాధనాలు ప్రజల పరమైనప్పుడే యథార్థ ప్రజాస్వామ్యం కాగలదని స్పష్టీకరణ

పూనా, మే 19

పెట్టుబడిదారీ పంథాపై ఆధారపడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించడానికి సకల అభ్యుదయ శక్తులు, ప్రోగ్రెస్‌యూనియన్లు, నిర్దిష్టకార్యక్రమం ఆధారంగా ఒకే జెండా నీడన సమీకృతం గావాలని కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ యస్ ఏ డాంగే నిన్న ఇక్కడ పిలుపు యిచ్చారు.

"నిజమైన ప్రజాస్వామ్య స్వరూపం ఏదిః" అనే అంశంపై డాంగే ఉపన్యసించారు. "ఉత్పత్తి, పంపిణీ, సాధనాలు కొలిచిపుంటి చేతిలోగాక ప్రజల చేతిలో వున్నప్పుడు" అది యథార్థమైన ప్రజాస్వామ్యం అవుతుందని అన్నారు.

భారతదేశంలో యిప్పుడున్నది పేరుకు ప్రజాస్వామ్యం మాత్రమేనని అన్నారు. సామాన్య పౌరుడు తన ఓటును పెట్టెలో వేసిన తరువాత రోజువారీ జీవితంలో చేసేది ఏమీలేదని డాంగే అన్నారు.

కొద్దిమంది సంపన్నులయిన పెట్టుబడిదార్ల ముఠా చేతిలో భారత ప్రజాస్వామ్యం, ఒక పాదనంగా తయారయ్యిందని స్పష్టంచేశారు.

ప్రజల నిత్య జీవితాలను తీర్చివేయడంకు ప్రజా ప్రతినిధులకు అధికారాలులేవని తెలిపారు.

"ప్రజా జీవితం అంతా అవినీతిమయం చేయబడింది. ప్రజా స్వామ్యాన్ని పెట్టుబడిదార్లు సర్వనాశనం చేసివేశారు. కోట్లు తిప్పులు నేతం యేంటు తరచుకి అవులు జరగటం లేదు

ప్రజా ధనం అపారంగా దుర్వినియోగం అవుతోంది. ఒక్కొక్క పెట్టుబడిదారునికి యిష్టం లేకపోతే వేలాది కార్మికులు పొట్టగొట్టి వీధులుపట్టకుండా చేసి వీధుల్లో నిలబడగలుగుతున్నారు.

పార్లమెంటులోపనికి రోజు కనుంచే ఏమిటో మోసాలను, దగాలను, అవినీతిని బాయటానికి అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. సరియైన, యథార్థ సమాచారం యివ్వకుండా తప్పించుకోటానికి సకలప్రయత్నాలు జరుగుతున్నాయి.

యథార్థాన్ని బయట పెట్టేయకని కమిటీల పై కమిటీలు నియమింపబడుతున్నాయి. ప్రజలు యిందు నేవ వస్తులు తెల్లిస్తున్నది?" అని ప్రశ్నించారు.

కేరళకు మరో 35 వేలటన్నుల బియ్యం

ఈ మాసాంతంలో పంపమని ముఖ్యమంత్రి ఉత్తర్వు

హైదరాబాద్, మే 19

ఈ మాసాంతంలోపుగా కేరళ రాష్ట్రానికి ఆంధ్రనుండి 35 వేల టన్నుల బియ్యాన్ని పంపమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నుండి ప్రత్యేక ఆదేశాలు వచ్చినట్లు నేడిక్కడ అధికార ప్రతినిధిచేకరు పత్రికల వారితో చెప్పారు.

ఈ ప్రత్యేక ఉత్తర్వులో సహా ఈ మాసంలో కేరళకు 50 వేలటన్నులబియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ పంపినట్లవుతుందని ఆ ప్రతినిధి చెప్పారు.

ఉపాధ్యాయుల రిక్రూటింగ్ మెంటుకు నిరసన

రాష్ట్ర ఉపాధ్యాయుల కార్యవర్గ సమావేశంలో

హైదరాబాద్, మే 19

రాష్ట్ర విద్యాశాఖ తలపెట్టిన పద్ధతులు పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల రిక్రూటింగ్ మెంటుకు, విద్యాభివృద్ధి మంటూ పదెందుకు దారితీస్తుందనీ నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయుల యూనియన్ కార్యవర్గ సమావేశం హెచ్చరించుతూ అందుకు తమ తీవ్రనిరసనను తెలియజేసింది.

విద్యాశాఖ తీసుకోబోతున్న చర్యలు విద్యలో వెనుకబడివున్న తెలంగాణా ప్రాంతాన్ని దాగా దెబ్బతీస్తాయి. ప్రభుత్వ చర్యలను ఉపసంహరించుకోనేందుకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసిందిగా విద్యపై అభిలాషగల వారందరినీ, ప్రజలను సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఉపాధ్యాయుల రిక్రూటింగ్ మెంటుకు తలపెట్టిన అన్నిచర్యలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరింది.

ట్రైనింగ్ పాఠశాలల గెజెటెడ్ హెడ్ మాస్టర్లు గేమ్సులను తగ్గించాలన్న ప్రభుత్వ నిర్ణయంవల్ల ప్రభుత్వానికి తక్షణంఆదాయం ఏమీరాదనీ, ఉపాధ్యాయుల, విద్యార్థులకు తగ్గించేయటం మాత్రమే దారితీస్తుందని పరోక్ష తీర్మానాన్ని ఆమోదించారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య ట్రేడ్ యూనియన్ ఉద్యమం అవసరం

విజయవాడ, మే 19

దేశంలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోనేందుకు ఐక్య ట్రేడ్ యూనియన్ ఉద్యమం అవసరమని ఎఐటియుసి టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఉద్యోగుల యూనియన్, విజయవాడ శాఖ అధ్యక్షులు శ్రీ జి. ఆర్. వి. సుబ్బయ్య శాస్త్రి చెప్పారు.

సోమవారంనాడు ఇక్కడ జరిగిన యూనియన్ 6 వ వార్షిక మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు. టెక్నీషియన్లు నిపారుసులను అమలు పరచని కారణంగా ఉద్యోగులలో అసంతృప్తిని రేపేత్తిరచినదనీ, ఇదే ఘెరావోలకు దారి తీస్తుందని అన్నారు.

విశాఖలో ఘెరావ్ 3

విశాఖపట్నం, మే 18

విశాఖలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మిస్తున్న అమెరికన్ కంపెనీలోని ఒక అమెరికన్ అధికారిని 3 వేల మంది కార్మికులు నిన్న 5 గంటలపాటు 'ఘెరావో'లో ఉంచినట్లు ఒక వార్త వచ్చింది

ఆ కంపెనికి చెందిన కార్మిక సంఘ కార్యవర్గీయులు ఆ అమెరికన్ ఉద్యోగి దురుసుగా ప్రవర్తించినందుకు నిరసన తెల్పుతూ కార్మికులు ఉద్యోగిని ముట్టడితో వుంచారని తెలియవచ్చింది.

నిన్న మధ్యాహ్నం 12 గంటలనుండి 5 గంటలవరకు ఆ అమెరికన్ అధికారి కార్మిక ముట్టడితో ఉన్నట్లు వార్త తెల్పుతున్నది

జిల్లాకలెక్టర్ శ్రీ అనిల్ జోక్యం కల్పించుకున్నారని, ఆతర్వాత అమెరికన్ ఉద్యోగి కార్మికసంఘ కార్యవర్గికి క్షమాపణ చెప్పుకున్నారని వార్త తెలియచేస్తున్నది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 19

ఈ రోజు విజయవాడలో ఉష్ణోగ్రత 113 గ్రేడు ఫారన్‌హీట్ వుంది.

గుంటూరు మున్సిపల్ ఛైర్మన్ దురాగతాలు

జూట్ మిల్లు కార్మికునికి న్యాయం చేయాలని శ్రీ నాగయ్య సత్యాగ్రహం

గుంటూరు మే 19

ఇటీవల జరిగిన పార్శ్వతిక ఎన్నికలలో కాంగ్రెస్ సభ్యునికి ఓటుచేయ నిరాకరించి కమ్యూనిస్టు అభ్యర్థి విజయానికి కృషి చేసిన జూట్ మిల్లు కార్మికుడు బసుగు ఆంజనేయులు గుంటూరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య కక్షతో పగ సాధింపు దోరణి ప్రదర్శిస్తున్నారు.

30 సంవత్సరాలనుండి ఆ కార్మికుడు పుంటున్న యిల్లు మిగతా యింట్లను ఆక్రమించి అన్న సాకుతో వెంటనే ఆ ఇంటిని వీకి వేయాలని టౌన్ ప్లానింగ్‌శాఖచే ఆయన నోటీసు యిప్పించారు. 24 గంటలలో ఇల్లు కీలివేయకపోతే మున్సిపల్ ఉద్యోగులచేత కీలివేయిస్తానని మొన్న నాయంత్రం మున్సిపల్ అధికారులచేత నోటీసు యిప్పించారు. ఈ నోటీసు పై 11 వ తేదీ వేసివున్నది. వాస్తవంగా యీ యిల్లు యితర యిండ్లు గానీ వీధికి గానీ మోసాంచే అడ్డంకి లేదు.

ప్రక్కనున్న మిగతా ఇంటి రోడ్డుపైకి వున్నప్పటికీ వాటికి యిలాంటి నోటీసులు యేమీ యివ్వలేదు.

సదరు కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కనకపర్తి నాగయ్య, యీ విషయమై మున్సిపల్ ఛైర్మన్ సెక్రటరీతో సంప్రదించడానికి నిన్న ఉదయం ప్రయత్నించగా వారు ముఖం తప్పించారు.

కోర్టుకు తెలుపు అయినందున పోలీసు సూపర్నెంటుకు భోసుచేసి యీ విషయమై సత్యాగ్రహం చేయవలసి వస్తుందని తెలియచేశారు.

నిన్నటి ఉదయం శ్రీ నాగయ్య ఆ కార్మికుని యింటివద్ద కూర్చున్నారు.

ఇల్లు కీలి వేయడానికి వచ్చిన మున్సిపల్ ఉద్యోగులు అక్కడికివచ్చి, తమదేమీలేదని, నోటీసులు యిప్పమంటే యిచ్చామని తెలిపి వెళ్ళిపోయారు. మున్సిపల్ ఛైర్మన్ చేబ్రోలు హనుమయ్య చేస్తున్నదురాగతాలపట్ల ఇక్కడి ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ అసహ్యించుకొంటున్నారు.

హానోయ్ పరిసరాల్లో మధ్యరకం మిసిలీలు

అమెరికా సైనిక స్థావరాలపై తేలిగ్గాదెబ్బ తీసేందుకు హానోయ్‌కి అవకాశం

న్యూయార్క్, మే 18

సోవియట్ పంపిన మధ్యరకం మిసిలీలు హానోయ్ పరిసరాల్లో కనుపించినవని "ఏవియేషన్ వీక్-స్పేస్ టెక్నాలజీ" అనే అమెరికా వార పత్రిక ఈ రోజు వ్రాసింది.

అమెరికా యుద్ధ విస్తరణ వల్ల దృష్ట్యా హానోయ్‌కి మధ్యరకం మిస్సిలీలను పంపాలని సోవియట్ ప్రభుత్వం నిర్ణయించుకున్నదని ఇటీవల 'లాస్ ఏంజెల్స్‌టైమ్స్' పత్రిక వ్రాసింది.

ఈ మిస్సిలీలతో, హానోయ్ దగ్గరలో దాయి లాండ్‌లోని అమెరికా సైనిక స్థావరాలమీద, దక్షిణవియత్నాంలోనిస్థావరాలమీద, అమెరికా నౌకాదళాలమీద చావు దెబ్బలు తీయవచ్చునని లాస్ ఏంజిల్స్ వ్రాసింది.

ఇటీవల హానోయ్ వెళ్ళిన కొందరికి ఈ మిస్సిలీలు కనుపించాయని అమెరికా వార పత్రిక వ్రాసింది.

రెండువేల మైళ్ళదూరాన వున్న లక్ష్యంపై ఈ మిస్సిలీలతో దెబ్బ కొట్టవచ్చు.

మధ్య రకం మిస్సిలీలను నెలకొల్పిన విషయం ఇంకా ధృవపడలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

వియత్నాం సమస్యా పరిష్కారానికి ఐ. రా. స. కొరవతీసుకుంటే సంతోషమని కాన్సన్ ఈరోజు పత్రికలవారితో అన్నారు.

1960 ప్రిబవరిలో వియత్నాం సమస్య భద్రతా సంఘం ముందుకు వచ్చినప్పుడు హానోయ్ చైనా ప్రభుత్వాల ప్రతినిధులు లేకుండా చర్చ జరగటానికి వీలులేదని సోవియట్ అభ్యంతరం పెట్టింది.

వియత్నాం యుద్ధంలో చైనా జోక్యం చేసుకునే అవకాశాలులేవని, అమెరికా రక్షణ మంత్రి మెక్‌నమారా అన్నారు. ఉత్తర వియత్నాం సైనిక స్థావరాల మీదనే దాడులకు అమెరికా పరిమితం అవుతుందని అన్నారు.

హానోయ్‌పై మరో రెండు విమానాలు ధ్వంసం

హానోయ్‌పై దాడికి వెళ్ళిన మరో రెండు అమెరికన్ విమానాలు ఈ రోజు కూల్చివేయబడినాయి. నిన్న నాల్గు విమానాలు కూల్చివేయబడినాయి. మరో అమెరికా యుద్ధనౌకపై

(మిగతా 6 వ పేజీలో)

ట్రాంబే ఎరువుల కంపెనీ కార్మికుల సమ్మె కొనసాగింపు

బొంబాయి, మే 18

ట్రాంబేలోని భారతీయ ఎరువుల కార్పొరేషన్ కార్మికులు తమ నిరవధిక సమ్మెను నేడు, 2 వ రోజుకూడా కొనసాగిస్తున్నారు. ఎరువుల కార్పొరేషన్ అధికారులు యంత్రాలను నడిపేందుకు పాటుపడుతున్నారు.

ఫ్యాక్టరీ ఉత్పత్తి 80 నుండి 85 శాతం వరకుపూర్తిగా నడుస్తున్నదని కార్పొరేషన్ జనరల్ మేనేజరు డాక్టర్ యస్. కె. ముఖర్జీ పత్రికల వారితో చెప్పారు.

మేనేజిమెంటు, లోగడ కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించిందని కార్పొరేషన్ లేబరు యూనియన్ అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేస్తున్న విమర్శను గురించి విలేకరు లడిగిన ప్రశ్నకు సమాధాన మిచ్చేందుకు ఆయన నిరాకరించారు. డి.ఎ.టి.సను, ఆధ్యాక్షు ఇంక్రిమెంట్లను డిమాండ్ చేస్తూ కార్పొరేషన్‌కు చెందిన 2 వేల మంది కార్మికులు సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

యూనియన్ డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సంవత్సరం జనవరి 17 వ తేదీన కుదిరిన ఒప్పందంలో మేనేజిమెంటు అంగీకరించిందనీ, అప్పటినుండి సమస్యలపై ఒక పరిష్కారానికి రావటానికి తీవ్రంగా కృషి చేస్తున్నామని శ్రీ ముఖర్జీ చెప్పుకున్నారు.

టాంపు పాకిస్తాన్‌లో ఇటీవల తుఫానులో కనీసం వందమంది మరణించినట్లు తర్కా వార్త.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో కొన్ని ఎర్రనేలలో వర్జీనియా పొగాకు ఉత్పత్తి

వ్యవసాయ శాఖచే భారీఎత్తున ప్రయోగాలు

విశాఖపట్నం, మే 19

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోని ఎర్రభూములలోను, ఎర్రఇసుక భూములలోను ఫ్లూహ్యూర్డ్ వర్జీనియా పొగాకు ఉత్పత్తికి ఈ సంవత్సరం వ్యవసాయశాఖ పెద్ద ఎత్తున ప్రయోగాలను చేపట్టింది

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో 6 కేంద్రాలను ఎంచుకొన్నారనీ, ఈ 6 కేంద్రాలలోని రైతులకు క్రిమి సంహారక ఔషధాలు క్రింద రు. 280 ఇస్తామని అధికారి యుతంగా తెలియ జేయబడింది.

గుంటూరు జిల్లాలో పొగాకు పండిస్తున్న నల్లమట్టి భూములను బసుబు దేశీ రకం భూములలో ఫ్లూహ్యూర్డ్ వర్జీనియా పొగాకును ఉత్పత్తి చేయటం ఒక గొప్ప కృషి. నెల్లూరు, కర్నూలు జిల్లాలో దీనిని ఏ జయవంతంగా నిర్వహించే వరకూ ఎవరునమ్మలేక పోయారు.

ఈ తొలకరిపంటకు జూన్ మొదటి వారంలో విత్తనాలు నుట్టు పోస్తారు. ఆగస్టు మొదటి వారంలో మొక్కలను నాటుతారు.

ఈ వర్జీనియా తొలకరి పంట ఆశ్చర్యకరం. సువాసన, దళసరి, నల్లనేలల్లో ఎంతో పొగాకు రకం కంటే చాలా శ్రేష్ఠంగా వుంటాయి. దీనికి విదేశాలలో గిరాకీ కూడా ఎక్కువగా వున్నది.

కేరళ ముస్లింలీగ్ నూతన అధ్యక్షుడు

కాలికట్, మే 18

కేరళ రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షునిగా శ్రీ సయ్యద్ అబ్దుర్ రెహమాన్ బఫికీ తంగల్ నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముస్లింలీగ్ సాధారణ సమితి సమావేశం నేడిక్కడ జరిగింది. ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు టి. ఎ. అబ్దుల్లాకోయా ఇబ్రహీం మౌలీ మూసాలు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ యు. ఎ. బేగన్ ఎన్నుకొనబడ్డారు.

కేంద్ర ఉద్యోగులకు నూతన వేజ్ బోర్డు

రైల్వే యూనియన్ నాయకుడు శ్రీ శర్మ డిమాండ్

న్యూఢిల్లీ, మే 18

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పునర్వ్యవస్థీకరణకు నూతన పేకమిషన్‌ను ఏర్పాటు చేయాలని "ఇండియన్ రైల్వేమెన్ జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ పి శర్మ నేడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

1947 సంవత్సరం ధరల ఆధారంగా నిర్ణయించిన వేతనాలు పరిస్థితులను అనుసరించి నూతనంగా తయారుచేయాలని ఆయన చెప్పారు. ఆరాటి ధరలకూ, నేటి పాండిత్యకు లేదని అన్నారు.

భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రతి ప్రయోజక ప్రాంతంలోనూ ఉద్యోగుల వేతనాల పునర్వ్యవస్థీకరణ అవసరమని చెప్పారు. డి. ఏ. లో మార్పులు చేసినంత మాత్రాన వేతనాల న్యాయమైనదిగా పులుకోలేని అన్నారు.

రైల్వేల్లో కార్మిక చెనేజిమెంటు సంబంధాల పట్ల ప్రభుత్వానికి నూతన దృక్పథం అవసరమని అన్నారు

రైల్వే అభివృద్ధికి తమ మాత్ర పుష్కలమే భావం కార్మికులలోకి వెళ్లితే భారతీయ రైల్వేలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతాయనీ, గత సంవత్సరం బడ్జెట్‌లో వచ్చిన లోటు తొలగి పోగలదని అన్నారు.

సింహళ ప్రభుత్వంచే ప్రెస్ కౌన్సిల్

కొలంబో, మే 19

ప్రెస్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడానికి సింహళ ప్రభుత్వం ఒకబిల్లు ప్రతిపాదించబోతుంది.

కౌన్సిల్‌లో ఒక చైర్మన్, పదిమంది సభ్యులు విద్యా సాహిత్య రంగాలలోని ప్రముఖులు ఉంటారు.

పత్రికా స్వాతంత్ర్యాలను పరిరక్షించడం ఈ కౌన్సిల్ ప్రధాన లక్ష్యంగా వుంటుంది.

నిర్యుద్ధ మండలంలో అమెరికా నౌకల ప్రవేశం

దాంగ్‌హోవా, మే 19

ఉత్తర వియత్నాం ఆధీనం లోనున్న నిర్యుద్ధమండలంలోకి అమెరికా నౌకాదళ వియత్నాం సైన్యాలు ఈ రోజు పెద్దమొత్తం ప్రవేశించాయని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

కెనడాసుంచి ప్రపంచ వ్యాపిత టెలిఎజన్ కార్యక్రమాలు

మాంట్రియల్, మే 19

జూన్ 25 వ తేదీనుండి 19 దేశాలలో 42 నేషన్లనుండి ప్రసారం చేయబడతాయని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ నిన్న పేర్కొంది.

దీనికి కంట్రోల్ సెంటర్ లండన్‌లోని బి. బి. సి. స్టూడియోలో వుంటుంది.

ఈ కార్యక్రమాలు 90 దేశాలకు యిబాతంగా ప్రసారం చేయబడతాయని, ఇతర దేశాలు ఇష్టపడితే ప్రసారాలు చేస్తామని వియత్నాం సైన్యాలు ఆసియా సైనిక ప్రతినిధి చెప్పారు.

గుంటూరులో కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరసన ఉద్యమం

గుంటూరు మే 19

జీవన వ్యయసూచీలోని 180 పాయింట్లకు కనుగుణంగా పెంచాలనే న్యాయసమ్మతమైన కోర్కెకోసం మే 23 అర్ధరాత్రినుండి నిరవధిక సార్వత్రిక సమ్మె జరపాలని సుమారు 16 వేలమంది ఆల్. టి. సి. కార్మికులు నిర్ణయించుకున్నారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

కార్పొరేషన్ అనుసరిస్తున్న మొండి వైఖరి కారణంగా కార్పొరేషన్‌కు ఉద్యోగులకు మధ్య సంతృప్తికరమైన పరిష్కారం సాధ్యపడలేదు. అందువల్ల ఒకవిధమైనస్తబ్ధత ఏర్పడింది, రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక సహాయ సమస్యను అప్రయోజనకరమైనదిగా పరిష్కరించడం ద్వారా, కార్పొరేషన్ ఉద్యోగులు ప్రత్యేక ఒప్పందం జరుపుకోవడానికి వీలు లేకుండా కూడా ఆటంకమైనదనీ, అస్వారస్యకరమైన వాతావరణం ఏర్పడింది.

ప్రభుత్వం చేబట్టిన కార్మికవర్గ వ్యతిరేక వైఖరికి, కార్పొరేషన్ అనుసరిస్తున్న మొండి వైఖరికి వ్యతిరేకంగా గుర్తింపుపొందిన ఆల్. టి. సి. ఉద్యోగుల సంఘాల మధ్య ఐక్యపోరాటం జరపడానికి బ్రహ్మాండమైన ఐక్యత ఏర్పడింది.

ఆల్. టి. సి. ఉద్యోగుల న్యాయసమ్మతమైన పోరాటానికి ఎ. పి. టి. యు. సి సంపూర్ణమైన సానుభూతి ప్రకటిస్తుంది. ఆల్. టి. సి ఉద్యోగుల న్యాయమైన కోర్కెపట్ల కార్పొరేషన్, ప్రభుత్వం అనుసరిస్తున్న ఎటిపట్టని వైఖరి వ్యతిరేకంగా అన్ని ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంఘాలు, బహిరంగసభలు, ప్రదర్శనలు జరపవలసిందిగా ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంఘాలకు పిలుపు యిచ్చింది. ఒప్పందం సాధించడంలో ప్రభుత్వం విఫలమైతే, ఎ.పి. టి. యు. సి రాష్ట్ర వ్యాపితంగా ఒక రోజు సార్వత్రిక సంఘీభావ సమ్మె జరుపుతుంది.

ఆర్.టి.సి. కార్మికుల సమ్మె నిర్ణయంవల్ల కార్యాచరణలో ఐక్యత సాధించినందుకు ఎ.పి.టి.యు.సి. అభినందించింది. వారికి తన పూర్తి సహకారాన్ని వాగ్దానం చేసింది. అన్ని తరగతులకుచెందిన కార్మికవర్గం ఆర్.టి.సి. కార్మికులకు బాసటగా నిలుస్తారని విశ్వాసం వెలిబుచ్చింది.

ఎవరెస్ట్ విజేతలార్జ్ హంట్ త్వరలో భారత దేశంలో పర్యటించనున్నట్లు లండన్ వార్త.

బీహార్ క్షామ నిధికి ఆంధ్రప్రదేశ్ లో రు. 1 లక్ష విరాళం

హైదరాబాద్, మే 18

బీహార్ క్షామ బాధితుల సహాయ కమిటీ అధ్యక్షులు యిచ్చిన పిలుపుమేరకు ఆంధ్రలో రు.1,01,862 విరాళాలు వసూలు అయినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

నిజాం నవాబు, ఆయన కుటుంబీకులు రు. 30 వేలు విరాళంగా యిచ్చారు.

వరంగల్ జిల్లా పరిషత్ 500 బస్తాల ధాన్యం, 200 చీరెలు సేకరించింది.

ఆర్.టి.సి. కార్మికులకు అండగా రాష్ట్ర వ్యాపిత సంఘీభావ సమ్మె

ఎ. పి. టి. యు. సి ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, మే 10

ఆర్. టి సి. కార్మికులు జరిపే న్యాయసమ్మతమైన సమ్మెను ఎ పి. టి యు.సి సంపూర్ణంగా బలపరుస్తుందనీ, ఒకరోజు సార్వత్రిక సంఘీభావ సమ్మెను జరుపుతుందనీ ఎ పి టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో హామీ యిచ్చారు.

తమ వేతనాల్లో 30 శాతం తాత్కాలిక సహాయంగా పెంచాలనే న్యాయసమ్మతమైన కోర్కెకోసం మే 23 అర్ధరాత్రినుండి నిరవధిక సార్వత్రిక సమ్మె జరపాలని సుమారు 16 వేలమంది ఆల్. టి. సి. కార్మికులు నిర్ణయించుకున్నారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

కార్పొరేషన్ అనుసరిస్తున్న మొండి వైఖరి కారణంగా కార్పొరేషన్‌కు ఉద్యోగులకు మధ్య సంతృప్తికరమైన పరిష్కారం సాధ్యపడలేదు. అందువల్ల ఒకవిధమైనస్తబ్ధత ఏర్పడింది, రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక సహాయ సమస్యను అప్రయోజనకరమైనదిగా పరిష్కరించడం ద్వారా, కార్పొరేషన్ ఉద్యోగులు ప్రత్యేక ఒప్పందం జరుపుకోవడానికి వీలు లేకుండా కూడా ఆటంకమైనదనీ, అస్వారస్యకరమైన వాతావరణం ఏర్పడింది.

ప్రభుత్వం చేబట్టిన కార్మికవర్గ వ్యతిరేక వైఖరికి, కార్పొరేషన్ అనుసరిస్తున్న మొండి వైఖరికి వ్యతిరేకంగా గుర్తింపుపొందిన ఆల్. టి. సి. ఉద్యోగుల సంఘాల మధ్య ఐక్యపోరాటం జరపడానికి బ్రహ్మాండమైన ఐక్యత ఏర్పడింది.

ఆల్. టి. సి. ఉద్యోగుల న్యాయసమ్మతమైన పోరాటానికి ఎ. పి. టి. యు. సి సంపూర్ణమైన సానుభూతి ప్రకటిస్తుంది. ఆల్. టి. సి ఉద్యోగుల న్యాయమైన కోర్కెపట్ల కార్పొరేషన్, ప్రభుత్వం అనుసరిస్తున్న ఎటిపట్టని వైఖరి వ్యతిరేకంగా అన్ని ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంఘాలు, బహిరంగసభలు, ప్రదర్శనలు జరపవలసిందిగా ఎ. పి. టి. యు. సి. అనుబంధ సంఘాలకు పిలుపు యిచ్చింది. ఒప్పందం సాధించడంలో ప్రభుత్వం విఫలమైతే, ఎ.పి. టి. యు. సి రాష్ట్ర వ్యాపితంగా ఒక రోజు సార్వత్రిక సంఘీభావ సమ్మె జరుపుతుంది.

ఆర్.టి.సి. కార్మికుల సమ్మె నిర్ణయంవల్ల, కార్యాచరణలో ఐక్యత సాధించినందుకు ఎ.పి.టి.యు.సి. అభినందించింది. వారికి తన పూర్తి సహకారాన్ని వాగ్దానం చేసింది. అన్ని తరగతులకుచెందిన కార్మికవర్గం ఆర్.టి.సి. కార్మికులకు బాసటగా నిలుస్తారని విశ్వాసం వెలిబుచ్చింది.

నిజాం నవాబు, ఆయన కుటుంబీకులు రు. 30 వేలు విరాళంగా యిచ్చారు.

వరంగల్ జిల్లా పరిషత్ 500 బస్తాల ధాన్యం, 200 చీరెలు సేకరించింది.

మెరావోలు కార్మిక పోరాటంలో భాగమే

శ్రీ ఇ. యమ్. యస్. స్పష్టీకరణ

కలకత్తా, మే 19

ఘెరావ్ పారిశ్రామికాభివృద్ధిని కుంటుపరుస్తుందని తాను భావించటంలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు

కోర్కెల సాధనకు కార్మికులుచేసే న్యాయమైన పోరాటాలలో ఘెరావ్‌లూడా ఒక భాగమేనని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

షిల్లాంగ్ వెళ్ళబోతున్న శ్రీ నంబూద్రిపాద్, తంగం విమాన శ్రయంలో పత్రికావిలేకరులతో మాట్లాడుతూ దేశంలో కార్మికులు మొదట సమ్మెలు చేసినప్పుడు, యజమానులు వారి ప్రాథమిక పురోభివృద్ధి దిశ్యతిటంపని గగ్గోలు పెట్టారనీ, కాని అదేమరకాల్చాలనీ యజమానులు చేయబడిందని అయన ఉదాహరించారు.

ఘెరావోలు జరగడం అనేది హర్షనీయమైనది కాదు, అయితే అవి ఏ పరిస్థితులలో జరుగుతున్నవో గమనించాలన్నారు

బెంగాలులో నూతన ప్రభుత్వం ఏర్పడిన పరిస్థితి గురించి ఈ ఘెరావోలను పత్రికలలో ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. కలకత్తాలో వేలకొలది కార్మికులనురిట్రెంచ్ చేయడంతో, కార్మిక పోరాటాలలో ఇది కూడా ఒక భాగమేనని. తమ పరిస్థితికి కారణమైన ప్రధాన సమస్యలను పరిష్కరిస్తే మంచిదని ఆయన వ్యక్తపరిచారు.

75 వేల టన్నుల బియ్యాన్ని కేరళకు సరఫరా చేయడానికి అంగీకరించిందని, కాని తరువాత తిరిగి నిలిపివేయటంలో కేరళ తెలియజేశారు గోధుమ తీసుకోవటం కేరళకు కేంద్రం ఎప్పటి అనుకోలేదని, అయితే కార్యాల వ్యాపారం, విద్యుదుత్పత్తి తదితర సోపానాల సంబంధాన్ని ప్రభుత్వ పోరాటం కనుక విస్తారంలేదు శ్రీ నంబూద్రిపాద్ వెల్లడించారు.

వినాలంధ్ర

23 వ తేదీ నుండి ఆర్. టి. సి ఉద్యోగుల సమ్మె

నేటి ధరల పెరుగుదల కనుగుణ్యంగా తమ వేతనాలు, కరువు భత్యాలపై 30 శాతం తాత్కాలిక భృతి మంజూరు చేయాలనీ, 1961 నవంబరు 1 వ తేదీకి ఉన్న మూలవేతనంతో కరువు భత్యం కలిపివేయాలని రాష్ట్రంలోని 16 వేలమంది ఆర్. టి సి ఉద్యోగులు కోరుతున్న కోర్కెను ప్రభుత్వం నిరాకరించింది

ఈ కోర్కెలపై సంప్రతింపులు సాగించి ఒప్పందం కుదుర్చుకునే అవకాశాన్ని ప్రభుత్వం జారవిడిచింది.

పైపెచ్చు కార్మికులు ఎటి కార్యాచరణకు దిగకుండా చేయాలనే దుష్టయోచనతో 30 శాతం తాత్కాలిక భృతి కోర్కెను పారిశ్రామిక కోర్టుపరిశీలనకు ఇన్నాళ్లూ పూరుకుని యిప్పుడు పంపింది

ప్రభుత్వం అవలంబించిన ఈ నిర్లక్ష్యధోరణి వైఖరి ఫలితంగానే ఆర్ టి సి ఉద్యోగులు తమ చివరి ఆయుధమైన సమ్మె ప్రయోగానికి సంసిద్ధమవుతున్నారు ఈనెల 15 వ తేదీన జరిగిన సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశం ఇందుపై తుది నిర్ణయం చేస్తూ, సామరస్యపూర్వకంగా వివాద పరిష్కారానికి తాము చేయగలిగినంతా చేశామనీ ఆర్ టి సి అధికారుల మొండివైఖరి ఫలితంగానే తాము సమ్మె నిర్ణయం చేయవలసి వచ్చిందని ప్రకటించింది

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను, ప్రభుత్వ యాజమాన్యానగల వివిధ సంస్థల ఉద్యోగులను వేర్వేరుగా చూసే వైఖరినేడు ప్రభుత్వం అవలంబిస్తూంది ఎన్ జి ఓలు టీచర్లు, స్థానిక సంస్థల ఉద్యోగులకు చివరకు విద్యుత్‌శాఖ పనివారలకు కూడా ప్రభుత్వం నేటి ధరల పెరుగుదల కనుగుణంగా ఇటీవల ఎంతోకొంత తాత్కాలిక సహాయం యివ్వక తప్పలేదు మూలవేతనంతో కరువుభత్యం కలపాలన్న కోర్కెను కూడా ప్రభుత్వం ఏనాడో ఆమోదించింది

అట్టిపరిస్థితుల్లో, ఆదేన్యాయాన్ని ప్రభుత్వం ఆర్ టి సి పనివారికి నిరాకరించడంలో ఎంతమాత్రం సబబులేదు, అన్నితరగతుల కార్మికులకు తమ సహాయి సానుభూతు నివ్వడానికి సిద్ధంగా వున్నాము" అని చౌన్లా అన్నారు.

ఉభయ ప్రభుత్వాలు చర్చలు ప్రారంభించాలని, ఏటివల్లనే ఉభయ దేశాల వివాదాలను పరిష్కార మార్గంలోకి తీసుకోవలసిన భారతదేశం ఆసూత్ర ఎదురుచూస్తున్నదని ఆయన అన్నారు.

ఇప్పుడైనా ఆర్.టి సి కార్మిక వివాదం పట్ల అవలంబించిన ఈ అసమంజసమైన వైఖరిని విడనాడి సమ్మె ప్రారంభం కాకుండానే వారి కోర్కెలను అధికారులు ఆమోదించడం అన్ని విధాలా శ్రేయస్కరం రాష్ట్ర వ్యాపితంగా ఈ సమ్మె ప్రారంభమైతే ప్రజలకు అనేక యిబ్బందులు, ఆర్ టి సిఆదాయానికిమరింతనష్టం జరుగుతాయి యిటువంటి క్లిష్టమైన పరిస్థితిఏర్పడకుండా తప్పించే అవకాశంలేకపోలేదు కనుక ఈచివరి క్షణంలోనైనా ప్రభుత్వం తగు విజ్ఞత ప్రదర్శించి కార్మికుల న్యాయమైన కోర్కెలను అంగీకరించుతూ ప్రకటిస్తుందని ఆశించుతున్నాం

కార్మికులు రాజీ పరిష్కారానికి ఈ క్షణంలోకూడా తమ సంసిద్ధతను వెలిబుచ్చుతున్నారు అందుచే ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక వైఖరిని విడనాడని పక్షంలో సమ్మెవలన ఏర్పడే కష్టనష్టాలకు ప్రభుత్వానిదే బాధ్యతకాగలదని హెచ్చరిస్తున్నాం

ఆర్ టి సి పనివారి సమ్మెను రాష్ట్రంలోని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు అన్ని కార్మిక తదితర ప్రజా సంఘాలవారు బలపరుస్తారనీ, వారి కోర్కెల సాధనకు తమ సహాయి సానుభూతు లను అందజేస్తారనీ ఆశించుతున్నాం

బీహార్ క్షామపీడితులను ఆదుకోండి : ప్రపంచ యువజనులకు బీహార్ యువజన నాయకుడు శ్రీ గయానింగ్ విజ్ఞప్తి

పాట్నా, మే 18

బీహారులో కరువు రాక్షసితో పోరాటం సలుపుతున్న ప్రజలకు ఇతోధిక సహాయం చేయవలసిందిగా బీహార్ రాష్ట్ర యువజన, విద్యార్థి క్షామ నివారణ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ గయానింగ్ నేడు ఒక ప్రకటన యిస్తూ తెలియ చేశారు.

ఆయన తన ప్రకటనలో యిలా తెలియ చేశారు.

గత 100 సంవత్సరాలలో ఎన్నడూ నోర్వడనంత కరువు యిప్పుడు బీహార్‌లో నోర్వడింది. దక్షిణ బీహార్ తీవ్రతరమైన కరువుతో సతమవుతున్నది. ఉత్తర బీహార్‌లో తీవ్రమైన వరదలు సంభవించాయి.

తరువాత అనావృష్టి సంభవించింది ఆకలి చావులు రోజు రోజుకూ హెచ్చుతున్నాయి.

కొన్ని ప్రాంతాలలో చెట్ట ఆకులు, పిట్టలు కూడా దొరకడంలేదు ధరలు మండిపోతున్నాయి. మంచినీరు దొరక్క వేలమంది మరణించే ప్రమాదం వుంది బీహార్ ఎటు వుంటు యెన్నడూ లేనంత ఘోరమైన పరిస్థితులలో వున్నాయి.

ఎన్నగానం, పీడు లేక కావడానికి సిద్ధంగా వున్నాయి. అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. సుమారువల్ల ఎముకలసంఖ్య యెన్నడవుతున్నది. పశ్చిమ బీహారులో కలరా ఎలిఎంగా అధికమంగి మరణం సంభవించడమన్నది. చూడ దక్కకగాని వున్నది.

ఆయన తన ప్రకటనలో యిలా తెలియ చేశారు.

"ఇప్పుడు పీఠాధిపతుల పేరు విరివిగా వినిపిస్తున్నది. గోవుల గ్రాసం సమస్య దగ్గరి నుంచి రాష్ట్రపతి ఎన్నిక సమస్య వరకూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూవున్న పీఠాధిపతులు కనిపిస్తున్నారు. పీఠాధిపతులతో సన్నిహితం వహించి ఎలా చేస్తూ ఉన్న రాజకీయ పక్షాలు కనిపిస్తున్నాయి. అన్నిటికంటే మించి కొందరు పీఠాధిపతుల పీఠాధిరోహణ వజ్రోత్సవాలలో రాష్ట్ర మంత్రులు అయినవారు పాల్గొనడం. ఆ సందర్భంగా జరిగిన పండిత సన్మాన కార్యక్రమాన్ని ఒకమంత్రి నిర్వహించడం. ఈ సన్మానాలను అందుకున్న రాష్ట్ర ధర్మాదాయ దేవాదాయ శాఖవారు పరిపాలనం మొదలైన పనులుకూడా జరుపబడుతున్నవి...

మంత్రులను, రాజకీయపక్షాలను తేడా ఉంది. మంత్రి ప్రభుత్వంలో భాగం, రాజకీయపక్షాలు వ్యక్తులు ఇప్పుడు మంత్రులు, తమ వ్యక్తిగత హోదాలో ఎవరిని దర్శించవచ్చు? దర్శించవచ్చు ఏమిచేసినా చేయవచ్చు. కాని మంత్రి హోదాలో ఏమి చేసినా రాజ్యాంగానికి విరోధం, సంఘ విరుద్ధం. అందులోను దేవాదాయధర్మాదాయ శాఖ వారు ఒక ప్రత్యేక సందర్భంలో, ఒక ప్రత్యేకపీఠాధిపతి వీరోహణ వజ్రోత్సవం సందర్భంలో ఆ శాఖ తాలూకు డబ్బుతో పని మోగించడం నిరోధాలను దాటిపోతుంది...

అసలు ఈ పీఠాధిపతులు సాగిస్తూ ఉన్న ధర్మ ప్రచారాదికాలవల్ల సమాజం సుందరమైన ప్రయోజనం ఏమన్నా ఉంటున్నదా అంటే అదిఏమీ కనిపించదు. పశువులకి మరి కట్టడం, మనుష్యులను పెళ్ళాడ్డం త్రిప్పడంతప్ప మరేమీ కాదు. పరిస్థితులను అనుగుణమైన విచారణకు ప్రోత్సహం వీరివలన కలగడం లేదు. వీరి చేతులలో మతం ఒక "ఆస్త్ర సంపదయం" లాగా తయారైపోయింది. దానికి ప్రయోజనంలేని స్థితి ఏర్పడిపోయింది. మానవ ఎల్లనాలను ప్రకోపింపచేయడం తప్ప అసలైన సమస్యాపరిష్కారానికి గాని ఆత్మ నిరోధానికిగాని మరికొన్నికొన్ని ఈ పీఠాలు తోడ్పడడంలేదు. త్రైగుణ్య మత సంస్థలకు సన మత సంస్థలకు తేడా ఇక్కడే ప్రధానమై కనిపిస్తుంది. ఈ పీఠాధిపతులలో కొందరికి గోవధ నిషేధం, ఆవులకు గడ్డి ప్రధానమైనంతగా ప్రజలకు వేదాధ్యయనం, ప్రజల ఆధ్యాత్మికాభివృద్ధి ప్రధానం కావడంలేదు. ఆడంబరం ప్రధానమైనంతగా నిష్కామ కర్మయోగం ముఖ్యం కావడంలేదు. జనంలో అధికసంఖ్యాకులలో సత్యపట్ల ఉదాసీనభావం కలగడానికి, ఆ మతం రాజకీయం అంగా అభివృద్ధి చెందకపోవడానికి దుఃఖిత ప్రజలకు సాంత్వన ఔషధంగా అవి పరిణమించకపోవడానికి, ఆ మతానికి సామాజికమైన ప్రయోజనం లేకుండాపోవడానికి కారణం ఎంతవరకు కారణమో ఈ మత నాయకులు, వారి హంగుసామానులు ఆత్మ పరిశీలనం చేయవలసి ఉంది. ఇప్పుడు పీఠాధిపతుల పేర జరుగుతున్న ఉత్సవాలను వ్యక్తం అవుతున్న తప్పులో ఒక పాతకాలో, ఒక అవసరో నెలకొల్పితే ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని జనం అనుకొంటున్నారంటే అందులో తప్పు ఏమన్నా ఉన్నదా? ఒక ధర్మం వలన ఆదర్శాన్ని ప్రవచించే పీఠాధిపతులవలన సమస్యనిరోధిత్తను భావ సంపత్తి ప్రజ్వలించి, ఆతనిని ఉదాత్త జీవనోన్ముఖుడి చేయగల స్థితి ఏర్పడాలి. అంతేగాని ఆ ధర్మ ప్రచార పద్ధతి జీర్ణ విధాన ప్రదర్శనంగాను, ఆడంబర వ్యాయోగంగాను తయారు కాకూడదు."

—ఆంధ్రపత్రిక, 19-5-67.

కేంద్రంతో సమంగా బీహార్ ఉద్యోగులకు కరువు భత్యం

ఐక్య సంఘటన ప్రభుత్వ దీక్ష

పాట్నా, మే 18

కేంద్రంతో సమంగా రాష్ట్ర ఉద్యోగులకు బకాయి డి. ఎ యివ్వాలనేది ఐక్యసంఘటన ప్రభుత్వ 33 అంశాల కనీసకార్యక్రమంలో భాగమని, పెండిన డి. ఎ, 1967 ఏప్రిల్ 1 వ తేదీనుండి లెక్కగట్టి చెల్లిస్తామని బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి ఈరోజు రాష్ట్ర నాన్‌గెజిటెడ్ ఉద్యోగులకు స్పష్టం చేశారు.

"ఇది మా ప్రభుత్వ నిర్ణయం అయితే నిర్ణీత సమయంలో ప్రభుత్వం ఈ విషయమై తాఖీదులు జారీ చేయడానికి కొంత ఆలస్యం అవుతుంది. సాధ్యమయినంత త్వరలో ఈ పని చేసి తీరుతాము" అని ఆయన చెప్పారు.

ఈ విషయమై ఐక్య సంఘటన ప్రభుత్వ వైఖరిని, నా వ్యక్తిగత అభిప్రాయాలను వలదిపాలు ఉద్యోగుల సంఘాల నాయకులను ఎరుక పర్చబడింది అయితే ముఖ్యమంత్రి బుధవారం గత గురువారం కొంత మంది ఉద్యోగులు ఎదుర్కొన జరపటం విచారకరమని మంత్రి అన్నారు.

నోటర ఉద్యోగులందరూ క్షమాపణ చేయవలసిన, ఆసమంతో వ్యవహరించవద్దని కోరుతున్నాను. పరస్పర సహకారం ఇప్పుడు అత్యవసరం."

బీహార్‌నుండి మామిడిపండ్ల ఎగుమతి నిషేధం

బీహార్ నుంచి మామిడిపండ్ల ఎగుమతి నిషేధిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కరువు పరిస్థితి దృష్ట్యా, రాష్ట్రంలో తినుబండారాలు తయారుచేసే ఏ వస్తువును బయటికి పోనీయరాదనే దృష్టితో ఈ ఆజ్ఞ తీసుకున్నది.

ఇంగ్లీషులో తప్పిన విద్యార్థులు ప్రమోషన్

ఇంగ్లీషులో తప్పిన పి. యు. సి. విద్యార్థుల్ని ప్రమోట్‌చేసే విషయమై ఆలోచించవలసిందిగా బీహార్ రాష్ట్రప్రభుత్వం విశ్వవిద్యాలయాల అధికారులను కోరబోతున్నది.

ఈ విషయమై రాష్ట్ర విద్యామంత్రి ఆధ్యక్షతన జరిగిన వైస్‌ఛాన్సలర్ల సమావేశం ఒక నిర్ణయం చేసింది.

హోచిమిన్‌కు ఇందిరా గాంధి సందేశం

న్యూఢిల్లీ, మే 18

ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్ జన్మదినోత్సవ సందర్భంగా భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి హోచిమిన్‌కు ఒక సందేశాన్ని పంపుతూ, వచ్చే సంవత్సరాలలో వియత్నాంలో శాంతి నెలకొనగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

హోచిమిన్ పట్ల సంపత్తి, త్యాగశీలతలో కూడా కొన్న ఆసమ నాయకత్వం వియత్నాం ప్రజలకు లభించే అదృష్టం గలదని ఆమె ఆ సందేశంలో పేర్కొన్నారు.

వియత్నాంలో ఎడతెరిపిలేకుండా కొనసాగుతున్న ఇటీవల యుద్ధవిస్తరణ చూడనలు దృగ్గోచరం కావడం పట్ల భారతదేశం తీవ్ర ఆందోళన చెందుతున్నదని ఆమె పేర్కొన్నారు. వియత్నాం ప్రజ, విదేశీ జోక్యం లేకుండా ప్రజాతంత్ర మార్గాల ద్వారా తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకొనే అవకాశం తప్పక కలగాలని ఆమె పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు జెనీవా ఒప్పందం ప్రాతిపదిక కావాలని ఆమె తెల్పారు.

బేషరతుగా చర్చలకు భారత్ సంసిద్ధత

పాక్ విదేశాంగమంత్రికి శ్రీ చాగ్లా లేఖ

న్యూఢిల్లీ, మే 19

అన్ని విషయాలపై పాకిస్తాన్‌తో చర్చలు జరిపేందుకు, న్యూఢిల్లీ వచ్చే అధికార ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పేందుకు భారతదేశం సిద్ధంగా వున్నదని భారత విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా పాకిస్తాన్‌కు తెలియ చేశారు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఫిర్జాదాకు ఆయన మే 6 న ఒక లేఖ వ్రాస్తూ, యీ విధంగా సూచించారు. ఈ లేఖను ఇస్లామాబాద్‌లోవున్న భారత హైకమిషనర్ శ్రీ యస్. నేన్ ద్వారా పంపించారు

కాశ్మీరు సమస్యతోసహా భారత - పాకిస్తాన్ దేశాల మధ్య అన్ని సమస్యలను యెత్తుకొని, ఉభయులకు ఆమోదయోగ్య మైనట్లు యెత్తుకుపోయి యెలాంటి షరతులు లేకుండా చర్చలు జరపడానికి భారత ప్రభుత్వం తయారుగా వున్నదని, గతంలో చేసిన ఎత్తులను విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా కోరారు.

ఈ వైఖరికి కట్టుబడి వుంటాను అన్ని సమస్యలను యీ ప్రతిపాదికగా చర్చించడానికి సిద్ధంగా వున్నాను" అని చాగ్లా అన్నారు.

ఉభయ ప్రభుత్వాలు చర్చలు ప్రారంభించాలని, ఏటివల్లనే ఉభయ దేశాల వివాదాలను పరిష్కార మార్గంలోకి తీసుకోవలసిన భారతదేశం ఆసూత్ర ఎదురుచూస్తున్నదని ఆయన అన్నారు.

ఇప్పుడు తాష్కెంటు ఒప్పందం సరళి అని మీరు అంగీకరిస్తారని అనుకొంటున్నాను.

"మన అధికారుల మధ్య జరిగే సమావేశం సఫలం అయినట్లయితే కొనసాగేలా, మన, పత్యాసాన్ని కలిగించే దిగా వుండాలని మీరు అభిప్రాయపడుతున్నారు ఉభయ ఎజెండా పరిధి సమస్యలపై అంగీకారానికి రావడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించాలని ఆశాంక్షిస్తున్నాను. అని ఆయన తన లేఖలో తెలియజేశారు.

దీనితోపాటు, ఉభయ దేశాలు అయిదాలు తగ్గించాలన్న ప్రతి వాదనపై జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను శ్రీ చాగ్లా తన లేఖలో వెల్లడించారు.

కాశ్మీరు సమస్య పరిష్కారం అయిన తర్వాతనే ఆయుధాలను చేసే వ్యయం తగ్గించాలన్న పాకిస్తాన్ సూచనను భారతదేశం అంగీకరించలేదని శ్రీ చాగ్లా తెలియచేశారు.

అలాంటి అభిప్రాయం మాకు సహాయకారికాదు. అని ఆయన అన్నారు.

కాశ్మీరు సమస్యపై తన లక్ష్య మేమిటో సాధించుకోవడానికి ఆయుధాలపై పాకిస్తాన్ పరిమిత డబ్బు ఖర్చు చేయుతున్నారని అనుకోక తప్పదు లేదని ఆయన అన్నారు.

"అలాంటి ఒక్క సమస్య మాకు అంగీకార యోగ్యంకాదు. శాంతియుత ఎత్తుకుల ద్వారా అన్ని విభేదాలను, సమస్యలను పరిష్కరించుకోవాలని ఉభయ దేశాలు కృషి చేసిన తాష్కెంట్ ప్రకటనను వ్యతిరేకించడమే" అని ఆయన అన్నారు.

ఉభయ పక్షాల సైనిక బలం సహేతుకమైన స్థాయికి తీసుకురావాలన్న సమస్యతో పాటు యితర సమస్యలను కాశ్మీరు వివాదాన్ని పరిష్కరించుకొనడానికి భారతదేశంతో సంప్రదింపులు జరిపేందుకు పాకిస్తాన్ సిద్ధంగా ఉన్నదని ఫిర్జాదా ఏప్రిల్ 7 న ఒక లేఖద్వారా తెలియచేశారు.

ప్రధానితో శ్రీ చాగ్లా సంభాషణలు

సింగపూర్, మలేషియాలో సుహృద్భావ పర్యటన చేసి తిరిగివచ్చిన శ్రీ చాగ్లా నేడు ప్రధాని కలుసుకొని ఆ రెండుదేశాల పాయకులతో జరిపిన చర్చలను తెలియచేశారు. రాష్ట్రపతితోకూడా ఆయన సంభాషించారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి

చాగ్లా ఆందోళన

న్యూఢిల్లీ, మే 18

పశ్చిమాసియాలో అత్యంత శీఘ్ర పరిస్థితి ఏర్పడిందని భారత విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా నేటి రాత్రి ఇక్కడ అన్నారు

ఈ ప్రాంతంలో ఉద్రిక్తత ఇంకా హెచ్చుతూనే, ఉభయ పక్షాలు తీవ్రమైన సంప్రదింపులు తలపడడానికి గాని ఎలాంటిచర్య జరగదని మన మందరమూ ఆశిస్తున్నాం" అని ఆయన అన్నారు.

అరబ్ రిపబ్లిక్ - ఇజ్రాయిల్ సరిహద్దులో ప్రస్తుత పరిస్థితులపై శ్రీ చాగ్లా వ్యాఖ్యానిస్తూ ఈ ప్రాంతాలలో శాంతి పరిరక్షణను ఇంతకు పూర్వం పొందిన సహకారం కంటే ప్రస్తుతం కూడా ఐ. రా. స. తన పాత్ర నిర్వహించగలదని తాను ఆశిస్తున్నానన్నారు.

భద్రతామండలి ఈ సంక్షోభాన్ని గురించి చర్చకు తీసుకుంటే భారతదేశం ఏ వైఖరి అవలంబిస్తుందన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ ఉభయ పక్షాలూ సమావేశ పరిచేవాత వహించవలసివస్తుంది.

భారతదేశంలోని యుఎఆర్ రిపబ్లిక్ రాయబారి ఇస్సాసెరాగ్‌ఎల్‌దిన్ నేడు భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి శ్రీ సురేంద్ర పాల్ సింగ్‌ను కలుసుకొని ఎత్తిచూపినా ప్రాంతంలో ఎరిశాంతులను వివరించారు.

ఈ పరిస్థితి గురించి నాసర్ పంపిన సందేశం కోసం భారత ప్రధాని ఎదురు చూస్తున్నారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఫ్రాన్స్‌లో అణు బాంబు ఇంధనం ఉత్పత్తి ప్రారంభం

పారిస్, మే 19

అణు బాంబు తయారికి కావలసిన ప్లుటోనియమును ఉత్పత్తిచేసే కర్మాగారం ఫ్రాన్స్‌లో పని చేయడం ప్రారంభించింది.

ఫ్రెంచ్ హైడ్రోజన్ బాంబులను పసిఫిక్ సముద్రంలో వచ్చే నీరాటి ప్రయోగిస్తారు.

నెల్రిస్ - 1 పేరుగల ఈ అణుబాంబు కర్మాగారాన్ని ఫ్రాన్స్ దక్షిణ ప్రాంతంలో 1964 మే లో నెలకొల్పారు. ఆరియాల్ ప్లుటోనియమ్ ఉత్పత్తిని ప్రారంభించినట్లు శాస్త్రీయ పరిశోధన మంత్రిత్వ శాఖ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నది.

హైడ్రోజన్ బాంబులో వాడే ప్లుటోనియమ్ బాంబులకు ఇంధనంగా పని చేస్తుంది.

నీటి పన్ను హెచ్చింపు విచిత్రకరం

శ్రీమతి ఈశ్వరీబాయి విమర్శ

హైదరాబాదు, మే 18

ప్రస్తుతంఉన్న నీటిపన్నులను హెచ్చించి, నీటికి లేకపోయింగ్ ప్రవేశ పెట్టడానికి కమ్యూనిస్టు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఆలోచించడం విచిత్రంకరంగావుందని శాసన సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి నేడు ఒక ప్రకటనలో విమర్శించారు.

పెరగలనిసన్నాయికి పన్నులు ఇవ్వకపోతే పెరిగాయనీ యింక వాటిని పెంచేది లేదనీ వాగ్దానాలు ఎన్నికలసమయం నరసింగరావు, ఆయన పార్టీవారు శాసనసభలోను, బయట ప్రకటించారని ఆమె తెలియజేశారు.

నిజాంరాజ్యంలోను, హైదరాబాదులో కొంత ప్రాంతంలోను మినహాయించి, వాత నగరంలోను, చాలా పట్టణ ప్రాంతంలోను యిట్లు అసమర్థన ఎంపులేదని ఆమె చెప్పారు

తమ ఎంపులను మిదట్లు పెట్టించుకోవడం, నీటిపై అధికపన్నులు చెల్లించడం ప్రజలకు చాలా కష్టంతో కూడుకున్నదనీ అని ఆమె తెలియజేశారు.

పన్నులు హెచ్చింపులోను ప్రజలు వాటిని భరించడంలోను ఒక పరిమితి వుందాకని ఆమె తెలియజేశారు.

హైదరాబాద్‌లో రచయితల సమావేశం

సర్వసాంతి సమితి ఆధ్వర్యాన

హైదరాబాదు, మే 18

సర్వసాంతి సమితి ఆధ్వర్యాన స్థానిక వై. యం. సి. ఎ. లో గతసంగళవారం రచయితల సమావేశం జరిగింది. సమావేశానికి పి. వి. రామారావు అధ్యక్షత వహించారు.

20 వ శతాబ్దారంభంలో జరిగిన సాంఘిక నాటకాల రచనపై ప్రసంగిస్తూ, అప్పుడు కీ. శే. చిలకమర్తి, పానుగంటి నాటక రచనలో విశిష్ట స్థానం పొందారని శ్రీ ముదిగంటి మీభవనాథ్ చెప్పారు. నాటకసృష్టించిన నాటకం నాటకప్రపంచంలో నేటికి ప్రత్యేక స్థానం సంపాదించుకుని వున్నదని ప్రశంసించారు. వారికి ఆయన అభివందనలు తెలియజేశారు.

విజయనగరానికి చెందిన శ్రీ యం. యల్. నరసింహం అశోకవనం అనే ఏకపాత్రాభినయం చేశారు. శ్రీయుతులు మంత్రిప్రగడ సత్యం, టి. విశ్వనాథశాస్త్రి తదితరులు గేయగానం చేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ టి. వి. భదిరాజు వందన సమర్పణ చేశారు.

డిపాజిట్లు చెల్లించని సమోర్ బజారు ఉద్యోగులకు తాఖీదులు

హైదరాబాదు, మే 18

డిపాజిట్లను సెక్యూరిటీ డాక్యుమెంట్లను చెల్లించనందుకు సమోర్ బజారు ఉద్యోగులకు పేరుగల కాత్యాయిక సెంటర్ జారీచేసిందీ అని ఎంతమంది లోలగించవలసినదో కారణం తెలియజేయవలసిందిగా హైదరాబాదు సమోర్ బజారులో పనిచేసే అనేకమంది ఉద్యోగులకు హోరాజు నోటీసులు జారీ చేయబడ్డాయి. వారు రు. 2000 లు డిపాజిట్లు కాని, సెక్యూరిటీ బాండ్లు గాని చెల్లించవలసివుంది.

డిపాజిట్ చెల్లించని వారు పనులు చేయకుండా చూడాలని వివిధ సెక్షన్ మేనేజర్లు తెలియజేశారు.

పై సమస్యపై సమోర్ బజారు అధికారుల వద్దకు సమోర్ బజారు కార్మిక సంఘం రాయబారం వెళ్లనట్లు తెలుస్తోంది.

తృతీయ ప్రణాళికలో 28 పారిశ్రామిక ఎస్టేట్లు

హైదరాబాద్, మే 18

తృతీయ ప్రణాళిక కాలంలో 28 పారిశ్రామిక ఎస్టేట్లు 264 ఫ్యాక్టరీలు నెలకొల్పబడ్డాయి. దీర్తిమ్యుణాళికలో పారిశ్రామిక ఎస్టేట్లు నెలకొల్పడానికి రు. 139. 34 లక్షల వ్యయమవగా, తృతీయ ప్రణాళికలో అది రు. 240.65 లక్షలకు పెరిగింది.

సనత్ నగర్, హైదరాబాద్ మధ్యనంలో పంయాలాల్ బరదారీ ఎస్టేటు, బోలారీ కడపకరీంనగర్, మహబూబ్‌నగర్ నిర్మల్, పంచిర్యాల, వనపర్తి, విజయవాడ, నిజామాబాదు, పట్టంచేరు, బాల్యాపేట, కొత్తగూడెం, నంద్యాల, సాంబర్లకోట, మిర్యాలగూడ విశాఖపట్నం వంటి 19 ప్రభుత్వ పారిశ్రామిక ఎస్టేట్లు నెలకొల్పబడ్డాయి.

ప్రభుత్వ సహాయంతో 15 పారిశ్రామిక ఎస్టేట్లు నెలకొల్పబడ్డాయి. అమీనాబాదలవన, విజయనగరం, రాజమండ్రి, పాలకొల్లు, మచిలీపట్టం, అనంతపురం, ఆదోని, చిత్తూరు, తిరుపతి, పొన్నూరు, నెల్లూరు, గుంటూరు, ఏలూరు, జనగాం, సనత్‌నగర్ లలో వున్నాయి.

నిజామాబాదు జిల్లా కిసాన్‌నగర్, అనంతపురంజిల్లా పత్తపట్టణంలోను గ్రామీణ పారిశ్రామిక ఎస్టేట్లు నెలకొల్పబడ్డాయి.

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా శాంతి ఉద్యమం

తీవ్రతరం కావాలని శాంతి సమితి కార్యదర్శి ప్రకటన

మాస్కో, మే 19

విస్తృతమైన ప్రపంచ వ్యాపిత శాంతి ఉద్యమం ద్వారానే వియత్నాంలో అమెరికాదు రాక్రమణను ప్రతిఘటించడం సాధ్యమవుతుందని ప్రపంచ శాంతిసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్ చంద్ర పేర్కొన్నారు

వియత్నాంలో అమెరికా యుద్ధవర్యలను వ్యతిరేకంగా ప్రపంచంలో నలుమూలలా విడి సంస్థలు, శాంతియుత కార్యక్రమాలు చేపట్టాయని, శ్రీ రమేష్‌చంద్ర ఒక పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు. జూన్ 6 వ తేదీనుంచి, సాన్‌ఫ్రాన్సిస్కోలో సామ్రాజ్యవాదుల సమావేశ జరుగుతున్నదని అందులో అమెరికా, పశ్చిమయూరప్ దేశాలలోని సంస్థలలోనూ అనేక సంస్థలు ఇందులో పాల్గొంటాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సభకు రెండు కమిషన్‌లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించడం జరిగిందని ఒక కమిషన్, ఆసియ దేశాల ప్రతినిధులతో కూడి వుంటుంది

అమెరికా దురాక్రమణను అమెరికాలోనే ప్రాతిబాల్యం ఏర్పరించిన, ఇటువంటి భావనే కోట్ల కొలది ప్రజలలో కలిగించవలసిన అవసరం ఎంతో వుందని ఆయన అన్నారు. ఇటువంటి దృక్పథాన్ని ఎక్కువ జర్మనీ. జపాన్, భారతదేశాలలో వ్యాప్తి చెయ్యవలసిన అవసరం వున్నదని ఆయన పేర్కొన్నారు

ప్రపంచ శాంతిసమితి దృక్పథంలో వైరాలొందించడానికి పాటుపడుతుంటే కొనక పోవడం చాలా విచారకర విషయమని శ్రీ రమేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ వైఖరి ఒక అమెరికా దురాక్రమణదారులకు సహాయ పడించన్నారు.

స్టాక్‌హోమ్‌లో జరిగే మహాసభకు చైనాను కూడా ఆహ్వానించడం జరిగింది. కాని హాజరవుతుందో లేదో తమకు తెలియదని శ్రీ రమేష్‌చంద్ర పేర్కొన్నారు.

మరో 5 నెలలవరకు బీహార్‌లో ఆహారకరువు

సమాచారశాఖమంత్రి ప్రకటన

తిరువనంతపురం, మే 19

బీహార్‌లో ఆహార పరిస్థితి మరో అయిదు నెలలవరకూ క్లిష్టంగానే వుంటుందని, సెప్టెంబరులో బంపర్‌పంట వచ్చిన తరువాత ఆహార పరిస్థితి కొంత మెరుగు కాగలదనీ సమాచార, న్యాయ శాఖ మంత్రి శ్రీ హుమాయున్ రహ్మాన్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

శ్రీ రహ్మాన్ కేరళలో కొంత కాలం పర్యటించడానికి బీహార్ నుంచి బయలుదేరి వెళ్ళారు

సాధారణంగా బీహార్ ఎప్పుడూ కొరత రాష్ట్రమేనని, ఈ కొరత నివారణకు రెండు లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరమని పేర్కొన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు చౌకబారువట

ఖాడిల్కర్ ప్రలాపన

బెల్గాం, మే 19

కాంగ్రెసేతర ప్రభుత్వాలన్నీ చౌకబారు పని ప్రజలలో నూతన విశ్వాసాన్ని రేకెత్తించడానికి తోడ్పడవని లోకసభ డిప్యూటీ స్పీకర్ బెల్గాం రోటరీక్లబ్బులో మాట్లాడుతూ పేర్కొన్నారు.

సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడిన పరిస్థితులను వివరిస్తూ, పలితాలు ఎలా వున్నా ప్రజలు ఎన్నికలపై ఎనలేని విశ్వాసాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు.

మద్రాసు, కేరళ, బీహార్, బెంగాల్, మినహా తతిమ్మా రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్న ప్రజలు త్వరలోనే తొలగిపోగలవని ఆయన తెలియజేశారు.

రాజధాని పోస్టల్ ఉద్యోగుల సంఘ వార్షిక సభ

హైదరాబాదు, మే 19

అఖిల భారత పోస్టల్ ఉద్యోగుల సంఘం హైదరాబాదు (జనరల్ పోస్టాఫీసు) బ్రాంచి పోస్టుమన్‌ల, గ్రామీణ తరగతి ఉద్యోగుల వార్షిక సభ శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన మొన్న నిర్వహించబడింది

హైదరాబాదు డివిజన్ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ వి. సంయుక్తులు ప్రారంభోత్సవం చేశారు.

కార్యదర్శి శ్రీ డి. శంకరయ్య ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను, ఆర్థికాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది

1967-68 సంవత్సరానికి యీ క్రింది వారు ఆఫీసు బేరర్లుగా ఎన్నికయ్యారు.

"అధ్యక్షులు : శ్రీ యం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ యం తుకారెడ్డి, శ్రీ యస్. ఇ పల్లయ్య, అసిస్టెంట్ సీనియర్ సూపర్, కార్యదర్శి శ్రీ డి. శంకరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులు: శ్రీ యం తుకారెడ్డి, ఎం. జ్ఞానప్రకాశం, కోశాధికారి: శ్రీ యస్.

రాజమండ్రి విద్యుచ్ఛక్తి ఉద్యోగుల విజయం

పనివారి కోర్కెలకు అధికారుల అంగీకారం; సామూహిక నిరశనదీక్ష విరమణ

రాజమండ్రి, మే 18

మే 12 వ తేదీ నుండి జరుగుతున్న విద్యుచ్ఛక్తి పనివారల మూక ఉమ్మడి నిరవధిక నిరాహారదీక్ష 15 వ తేదీ రాత్రి 8 గంటలకు శ్రీ జె. హనుమాజి (ఆనిస్టెంటు లుయింజనీరు) ఇచ్చిన తేనె కలిపిన నారింజ రసము స్వీకరించి కార్మికులు విరమించినారు. స్థానిక డివిజనల్ యింజనీరు ఇచ్చిన ఈక్రింది లిఖితపూర్వక హామీని పురస్కరించుకుని విరమించడ మైనది.

బోర్డు ప్రొపీడింగ్సు అమలుజరుపుటకు కూర్చు, సైకిల్ ఎలవెన్సు యిచ్చుటకు ఎస్.ఎం.ఆర్. రూలు 1-4-66 నుండి పెంచిన డి. ఏ. యిచ్చుటకు రూలు 3 (ఎ) అమలు జరుపుటకు కూర్చు ఉద్యోగస్థులైనది. సంప్రదింపుల సమావేశములో శ్రీ టి. శ్రీరామమూర్తి డివిజనల్ యింజనీరు, శ్రీ ఎ. అప్పారావుగారు, డిప్యూటీ చీఫ్ ఎకౌంటెంటు అధికార్ల తరపున యూనియన్ ప్రతినిధులుగా శ్రీ పి. రామదాసు జిల్లా అధ్యక్షులు, శ్రీ వి. రమణమూర్తి జిల్లా కార్యదర్శి, శ్రీ కె. రంగారావు ప్రాంత కార్యదర్శులు పాల్గొన్నారు. (వి. వి)

రాజమండ్రిలో సిగరెట్లధరల పెరుగుదల

రాజమండ్రి, మే 18

రాజమండ్రిలో సిగరెట్లధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనికి కారణంపోలు నేలు దుకాణాల్లో సరుకును దాచిబ్లాక్ రేట్లకి అమ్మడమే మూలకారణమని తెలుస్తోంది. అయా రకాల సిగరెట్లను పాత బోలు, చిల్లర ధరలూ, ఇప్పటి బోలు, చిల్లర ధరలూ పరిశీలించగా యివ్వబడినవి.

దక్కన్: రు. 9.00 0.20 — రు. 10.50, 0 25. చార్మినార్ రు. 10.00, 0.22 — రు. 11.50, 25, 27, 30 పైసలు. బర్కిలీ రు. 18.00. 0.40 — రు. 22.00, 0.00. నిజాం 16.00, 040 — 22.00 0 50 పాన్ సింగ్ షో రు. 10.00, 0.22 — రు. 12.00, 0.25, నేషనల్ రు. 10.00, 6.22 — రు. 12.00, 0.25.

తక్కిన వాటినికూడా ఈసడంగానే పెంచి అమ్ముతున్నారు. (వి. వి.)

బీహారు ఔమనిధికి రాజమండ్రిలో పసూలు కొబడిన విరాళాలు

రాజమండ్రి, మే 18

బీహారు క్షామనిధికిగాను జీవకారుణ్య సంఘానికి 13వ తేదీ వరకూ యిక్కడిచ్చిన విరాళాలు:

ఏజయిక్రస్ కంపెనీ ప్రాపయిటరు శ్రీ నార్ని కేదారేశ్వరరావు రు 100/.. శ్రీ గంభం సీతారామాంజనేయులు రు.మూడురోజుల నాగ ఉపాధ్యాయం ఉపనయిన సందర్భంలో క్షామ బాధితుల నిధికి అహారం సమలు రు. 50/. హైదరాబాద్ దివ్యజ్ఞాన సమాజం 54/.. శ్రీ దక్కన్ వెంకటేశ్వరరావు రు. 5/.. శ్రీ సహాయ పింతుల వెంకటరావు వ్యాపారి. రాజాలి, ఒక తుంపను బియ్యం, రు 5/. శ్రీ బంధారు రెడ్డి రు 5/. శ్రీ లక్ష్మరాజు వెంకటేశ్వర్లు రు. 5/.. శ్రీ దక్కా సూర్యకాజు రు. 10/.. రాజమండ్రి దివ్యజ్ఞాన సమాజం రు. 11/. శ్రీమతి తాడెపల్లి దుర్గావతి ఒక తుంపెడు బియ్యం. (వి. వి.)

సింగరేణి బొగ్గు గని కార్మిక సంఘ కార్యవర్గ నిర్ణయాలు

కొత్తగూడెం, మే 18

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం మే 11 న దారపు రాజబహదూర్‌గౌడ్ అధ్యక్షతను జరిగినది. ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ కె. యల్. నర్సింహం, సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ యల్ ఆర్. కర్మల అరాల సరిగ్రహంలో తన గాదపసంతాపాన్ని తెలియజేయా తీర్మానించారు. రెండు నిమిషాలపాటు సమ్మెలు నిలబడి మౌనం పాటించారు.

1962 లో గోరఖ్‌పూర్ కార్మికుల తగాదా సందర్భంలో దిన్నీన అయిన శ్రీ గోడ్డు అర్జునల్లి, మిగతా అయిదుగురు కార్మికులను పనిలో పెట్టేందుకై అధికారపైన యూనియన్ సమ్మెనోటీసు యివ్వబడుతుంది కాగా యూనియన్ నిర్ణయించినట్లు సమ్మెకు పూనుకోవలసిన పరిస్థితి లేక ఆ రోజులు అలా గంటలకొద్దీ పనిచేసి పెంపులో నిలబడడం జరుగుతుంది. ఎందరు చరిత్ర మరచి పోతున్నాయి. ఈ వాటికి అధికార్లు కొంత శ్రద్ధ తీసుకుని జాతీయ నిధి సమాయం కలిగింది పుంజ పలసినది.

ఇంతేకాక స్త్రీలు నిలబడే స్థలంలో టార్పాలిన్‌తోగాని, తాటాకుతోగాని పందిరి వేయించడం, మరో స్త్రీ కార్మికుని జాతీయకరంగా రోగుల పరీక్ష నిమిత్తం నియమించడం జరగాల్సి వుంటుంది.

(వి. వి.)

సెలవు డీలర్సు అసోసియేషన్

నిడదవోలు, మే 18

ఆంధ్రప్రదేశ్ సైకిలు డీలర్సు అసోసియేషన్ సమావేశం మే 14 న విజయవాడ కాఫీ హౌస్‌లో జరిగింది. సభకు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ శ్రీపురం నారాయణస్వామి (తిరుపతి) అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీనివాస్, కె.కె.జనవలింగదేవర (నిడదవోలు) స్వాగతం చెప్పారు. సైకిలు పైన్లు అత్యవసర వస్తువుల జాబితాలో జేర్చినప్పటినుండి డీలర్లకు అధికారులవలన కిట్టా యూనియన్లవలన, కలుగుచున్న 'యిబ్బందులను' గూర్చి తెలియజేసి, అందరు డీలర్లు కలసి కట్టుగా పుండవలయునని కోరారు. పరిమిలా పేరు పేరు ప్రాంతాలకు చెందిన డీలర్లు తమకు గల 'సాధక బాధకాలను' తెలియజేసినారు. సభకు అత్యవసర వస్తువుల చట్టమును, ఆంధ్రప్రదేశ్ సరుకుఅమ్మకములకు సంబంధించిన చట్టమును వర్తించి, అధికారులు పర్మిట్లు యిచ్చుటకు, సరుకుల అమ్మకములను నిలుపుచున్నూ, అధికారులు లేదు తీర్మానించారు. కోశాధికారి శ్రీ డి. నరసింహారావు (గుంటూరు) మాట్లాడుతూ, వివిధ ప్రదేశములలో అధికారులు చేయుచున్న రకములయిన ఆజ్ఞలు యిచ్చుచున్నారనీ, వారికి కూడా ఏ ఎస్టేటులో ఆజ్ఞలు యివ్వాలో తెలియుటలేదనీ, కొన్నిచోట్ల నోటిమాటలో చెప్పుచున్నారు కాని, అధికారులు వ్రాతమూలక సరుకు నోటీసు యివ్వక డీలర్లకు ఇబ్బంది పెట్టుచున్నారని అన్నారు.

సంఘమును విస్తృతం చేయుటకు, ఆప్రమును నిడదవోలులో ఏర్పాటు చేయుటకు, రాష్ట్రమంతలోని వివిధ ప్రాంతములలో అధికారులకు తమను ఆదేశించుటకు పట్టరీత్యా యేవిధమైన అధికారము లేదని వ్రాతమూలకముగా రాష్ట్ర ప్రభుత్వమువారికు, వివిధ అధికారులకు తెలియపరచుటకు నిర్ణయించారు.

కొత్త శాసన సభ్యునికి, కొత్త సమితి అధ్యక్షునికి ఉపాధ్యాయుల సన్మానం

భీమవరం, మే 18

పశ్చిమ గోదావరి జిల్లా ఉండి కేంద్రపాధ్యాయ సంఘంవారు శ్రీ కె. సుబ్రహ్మణ్యరావు ఎం.ఎల్.సి.లను అసెంబ్లీ సంఘాయితీ సమితి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ పి.వి.ఎల్. తిమ్మరాజులను సన్మాన, స్వాగత పత్రం సమర్పణ జరిగింది.

ఉండి గ్రామ సర్పంచ్ శ్రీ చెన్నంశెట్టి అదిమూర్తి సభకు అధ్యక్షత వహించారు. ఉండి ఉపసర్పంచ్ శ్రీ అప్పలరాజు ఎకాకా పద్యములు చేశారు. సభకు శ్రీ పి. సుబ్బారావు (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్) ప్రారంభించారు. ఉండి సంఘము కార్యదర్శి శ్రీ తాడికొండ సుబ్బారావుచే స్వాగత పత్రము సమర్పింపబడినది. నిలువాను ప్రాథమిక పాఠశాల తరపునకూడ సన్మాన పత్రం సమర్పింప బడింది ఆకిమీద జిల్లా విద్యా విస్తరణాధికారిగా పనిచేసి ఇటీవలే కాలమైన శ్రీ పి. వెంకటేశ్వర్లుకు వీడ్కోలు నిచ్చారు.

తరువాత ఆకిమీద జిల్లా టీచర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వారదాసి సుబ్రహ్మణ్యం గారు ఉపాధ్యాయులు ఎదుర్కొనవలసివున్న సిర్కులేషన్ పెండింగును గురించి మాట్లాడారు.

ఉపాధ్యాయులకు సిర్కులేషన్ చేయు ప్రభుత్వ విధానాలను విమర్శించుట, ఆ విషయములో ప్రభుత్వమునకు తెలియచెప్పుటకు తీర్మానం నిచ్చారు. శ్రీతిమ్మరాజుగారు చేసిన సమస్యా పరిష్కారానికి తోడు నిచ్చారు.

శ్రీ టి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు. (వి. వి.)

ఈశాన్య సరిహద్దులోని ఐ. రా. స. సైన్యాల ఉపసంహరణ

తైరో, మే 18

తూర్పు ప్రభుత్వ విజ్ఞప్తిని పురస్కరించుకొని ఇజ్రాయిల్ తూర్పు సరిహద్దులోని యుద్ధవిరమణ శ్రేణి వెంబడిపున్న ఐ. రా. స. శాంతి రక్షక దళాలు ఉపసంహరించ బడతాయని తూర్పు పత్రిక అల్ అహ్రామ్ ఈరోజు ప్రకటించింది

ఇజ్రాయిల్ - తూర్పులమధ్య పూర్ణ ప్రారంభం అయితే. ఐ. రా. స. దళాలు చిక్కుల్లో పడకుండా పుండేందుకు అంతర్జాతీయ బలాల ఉపసంహరణ జరగాలని తూర్పు సైనికాధికారవర్గంనిన్నకోరింది

వియత్నాం యుద్ధానికి బాధ్యత అమెరికాదే టిటో స్పష్టీకరణ

బెల్‌గ్రేడ్, మే 18

అధ్యక్షుడుగా ఎన్నికయిన తర్వాత చేసిన ప్రథమ ఉపన్యాసంలో "వియత్నాం యుద్ధానికి బాధ్యత అమెరికాదేనని" టిటో పునరుద్ఘాటించాడు.

ఆర్థిక, సామాజిక రంగాలలో యుగోస్లావియా జయప్రదంగా ముందుకు నాగుతున్నదని అన్నారు. ఇటీవల ఆర్థిక సంస్కరణల జాతీయారిక వ్యవస్థను చురుకు పరిచేలం చేశాయని బలంగ్రాయు తెలిపాడు

జాకిర్ హుస్సేన్ అభినందన సందేశం

పలురంగాల్లో పరస్పర లాభకామకమైన సంబంధాలు భారత - యుగోస్లావియా దేశాల మధ్య సహకారం కొనసాగ గలదని ఆశ భావాన్ని భారత రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ టిటోకు పంపిన అభినందన సందేశంలో వ్యక్తం చేశారు.

ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు సురక్షిత పటిష్టతరం కాగలవని చెప్పారు.

సోవియట్‌చే రెండు ఉపగ్రహాల ప్రయోగం

మాస్కో, మే 17

సోవియట్ యూనియన్ ఈరోజు రెండు కృత్రిమ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది.

ఘెరావోలు విషపూరితమైన ఎత్తుగడలట

ఒరిస్సా ముఖ్యమంత్రి భాష్యం

కలకత్తా, మే 17

కార్మికులు ఘెరావోలు వాల్పడటం వల్ల వ్యతిరేక మని, అవాంఛనీయమైనవని, ఒరిస్సా ముఖ్య మంత్రి శ్రీ ఆర్. యన్. సింగ్‌దేవ్ నేడు ఇక్కడ పత్రికలు చెప్పారు

భారత వాణిజ్య మంత్రి సమావేశంలో పాల్గొంటూ ఘెరావోలు విషపూరితమైన ఎత్తుగడ, అటువంటి శాసనాలు అని వర్ణించారు.

ఇలాంటివి ఒరిస్సాలో జరిగితే ఒరిస్సా ప్రభుత్వం గట్టిగా అణచివేస్తుందని ఆయన అన్నారు.

ఒరిస్సా ప్రభుత్వ కార్మిక విధానంపై మాట్లాడుతూ పారిశ్రామిక శాంతి క్రమశిక్షణను కొనసాగించడానికి తన ప్రభుత్వం వివేకవంతమైన విధానాన్ని అనుసరిస్తుందని ఆయన అన్నారు.

పరిశ్రమలదారులకు ఆహ్వానం

తన రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ప్రారంభించవలసిందిగా కలకత్తాలో వుండిన పారిశ్రామికపతులను ఆహ్వానించినట్లు ఆయన అన్నారు.

వారికి సహకరించడానికి సౌకర్యాలు కలిగిస్తానని ఆయన అన్నారు.

బీహారుకు 3 లక్షల టన్నుల ధాన్యాన్ని పంపాలని స్వామినాథన్ డిమాండ్

న్యూఢిల్లీ, మే 17

రాయన్న కొలచి మాట్లాడ్తూ బీహారుకు ప్రతినెలా కనీసం 3 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పంపాలని భారత్ సేవక్ సమాజ్ సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీ స్వామి హరి నారాయణానంద్ నేడు కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

కరువు నివారణకు, కరువు ప్రాంతాలలోని ప్రజలకు సహాయం చేసేందుకు 100 కోట్లను ప్రత్యేకంగా కేటాయించాలని కోరారు.

ఎస్. జి. పి. సంఘ విరాళం

ఏలూరు, మే 19

బీహారు క్షామ నిధికి పశ్చిమ గోదావరి జిల్లా ఎస్ జి పి సంఘము 50లు విరాళాన్ని అందజేసింది. క్షామనిధి సేకరణ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ అల్లూరి సర్వేశ్వరరావుకు ఈ విరాళం అందజేయ బడింది.

దాంగ్ హోవా మెరైన్ స్థావరంపై రాకెట్లతో దాడి

దాంగ్‌హోవా (దక్షిణవియత్నాం), మే 18

విప్లవకర సుందలానికి దక్షిణంగా 11 మైళ్ళలో వున్న అమెరికా మెరైన్ సైనిక స్థావరం మీద వియత్ కాంగ్ గెరిల్లాలు ఈరోజు తెల్లవారు జామున భారీ పిరంగులు రాకెట్లతో దాడిచేసి అవారవ్వం కలిగించారు.

గెరిల్లాలు ప్రయోగించిన రాకెట్లు, పిరంగి బాంబులు 9 వ మెరైన్ రెజిమెంటు కేంద్ర కార్యాలయానికి, వైమానిక దళ వారాన్ కేంద్రానికి తగిలి, అని పూర్తిగా ధ్వంసమయినాయి.

శత్రువు లక్ష్యాన్ని ముందుగా అతి ఖచ్చితంగా నిర్ణయించుకొని ఈ దెబ్బ కొట్టాడని అమెరికా సైనికాధికార్లు అన్నారు

కీలకమయిన కేంద్రాలమీద దెబ్బతీయటంతో నష్టం అపారంగా జరిగిందని వారన్నారు.

ఇది స్థావరంమీద 10 రోజుల క్రితం గెరిల్లాలు దాడి చేశారు. అప్పుడు కూడా గెరిల్లాలు 141 మిల్లిమీటర్ రాకెట్లను ప్రయోగించారు.

ఈ రోజు దాడిలో 5 గురు అమెరికన్లు మరణించారు. 50 మంది గాయపడ్డారని అమెరికా ప్రతినిధి చెప్పారు.

హనోయ్ మిస్సైల్ స్థావరాలపై అమెరికా దాడి

నిరుద్ధ సందర్భంపక్కన ఉత్తర వియత్నాం నైరుతి అంచున నిర్మాణ విధ్వంసక మిస్సైల్ ప్రయోగ స్థావరాలను నాశనంచేయడానికి గత రాత్రి అమెరికా విమానాలు దాడులు చేశాయి.

నిరుద్ధ సందర్భానికి దక్షిణంగా అమెరికా మెరైన్ దళాలతో గెరిల్లాలు ఈరోజు తలపడి 18 మందిని చంపారు. 8 మంది గాయపడ్డారు.

సోవియట్ నందిన విమాన విధ్వంసక మిస్సైలీలు, యుద్ధవిరమణ శ్రేణివెంబడి పెద్ద సంఖ్యలో నెలకొల్పబడుతున్నవనీ అమెరికా అధికారులు అన్నారు.

వాటి అవరిక పూర్తయి, పనిచేయటం మొదలు పెట్టేలోగా నాశనం చేసివేయాలని లేకపోతే తర్వాత దుర్భరమని అమెరికా ప్రతినిధి అన్నారు.

అమెరికా జెట్ విమానాలు ఈరోజు మిస్సైలీలు అమ్ము తున్నారనున్న ప్రాంతాలమీద దాడులుచేశాయి దీనటిగా పున్నందున వివరం తెలియలేదని అమెరికా ప్రతినిధి చెప్పాడు.

కామన్ మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశానికి తీవ్ర ఆటంకం

పారిస్, మే 18

డిగోల్ పేర్కొన్న అభ్యంతరాల వల్ల యూరోపియన్ కామన్ మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశించడానికి యింకో నాల్గు సంవత్సరాలు పడుతుందని యిక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

బ్రిటన్ కామన్ మార్కెట్టులో రిటానికి పరిపక్వ పరిపక్వం కాలేదని ఫ్రాంకా కామన్ మార్కెట్టు దేశాలు వప్పుందడానికి డిగోల్ ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది.

ఈ నెలాఖరులో రోమ్ నగరంలో జరిగే ఆరు దేశాల ప్రతినిధుల సమావేశంలో తన అభిప్రాయానికి ఆమోదముద్ర వేయించుకో వచ్చునని తెలుస్తోంది.

అలెప్పీలో చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లు

అలెప్పీ, మే 18

కాయిర్ చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్‌చే ప్రారంభింపబడిన విస్తృత పారిశ్రామికీకరణ కార్యక్రమం క్రింద 170 లక్షల ఖర్చుతో అలెప్పీలో చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయబడే ప్రతిపాదన జరిగింది.

మొత్తం వున్న 17 బ్లాకులలో ను ఒక్కొక్క యూనిట్టును, 10 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఒక అనధికార అనధికార సభ్యులతో కూడిన నిర్ణయించారు.

తిరుచునాపల్లిలో వ్యవసాయ గోష్ఠి

తిరుచునాపల్లి, మే 18

బంగారు టూలుల్ని నాగుర్‌నికి తీసుకు రావడం, భూ పంపిణీ లేనివారికి భూమి పంచడం, వ కామతి ప్రాంతంలోని పశువులను గ్రామాలకి పోరంపోకు, బీడు భూములని సాగుచేయడం, మొదలైన పనులను ప్రభుత్వం చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. గోవిందస్వామి నేడు జరిగిన వ్యవసాయ గోష్ఠిలో పేర్కొన్నారు

ఈ గోష్ఠిలో, తిరుచునాపల్లి జిల్లాలోని శాసనసభ్యులు, అధికారులు, వ్యవసాయ వేత్తలు పాల్గొన్నారు.

జిల్లాలోని వ్యవసాయ పిటిపాదుల పరిస్థితులను జిల్లా కలెక్టర్ శ్రీ కె ఎస్ నరసింహన్ తెలియజేశారు.

తిమ్మాపురం లైట్స్టేషన్‌లో ఒక వ్యక్తిని గుప్త తెలియని మరొక వ్యక్తి కత్తితో పొడిచాడు.

సోవియట్ చలన చిత్రోత్సవాలు

ఢిల్లీ, హైదరాబాద్, మద్రాసు కలకత్తాలలో ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 18

సోవియట్ చలన చిత్రోత్సవం ఒకటి ఢిల్లీలోనూ, హైదరాబాద్, మద్రాసు, కలకత్తా నగరాలలోనూ ఏర్పాటు చేస్తున్నారు. మన దేశంలో సోవియట్ చలన చిత్రాల ఉత్సవాన్ని నిర్వహించటం ఇది మూడవసారి.

ఢిల్లీలో, కేంద్ర ప్రభుత్వ సమాచార సమాచార మంత్రి శ్రీ కే. కె. షా. 1967 మే 19 వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు విజ్ఞాన భవన్‌లో ఈ చలన చిత్రోత్సవాన్ని ప్రారంభిస్తారు. మొదటి రోజున పోలాండ్‌లో తెరవ్ అనే కథా చిత్రాన్ని, "సర్కస్ బాలలు" అనే డాక్యుమెంటరీ ప్రదర్శిస్తారు.

ఢిల్లీలో మే 25 తో పూర్తయినాక ఈ సోవియట్ చలన చిత్రోత్సవము, హైదరాబాద్‌లో 26 నుండి జూన్ 1 వరకూ ఒక వారం రోజులపాటు ఏర్పాటుచేయబడుతుంది. జూన్ 1 నుండి 7 వ తేదీ వరకూ మద్రాసులోనూ జూన్ 9 నుండి 15 వరకు కలకత్తాలోనూ ఈ చిత్రోత్సవాన్ని నిర్వహిస్తారు.

ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని, సోవియట్ చలనచిత్ర కళాకారుల ప్రతినిధి వర్గం ఒకటి మే 16 సంగీతవారంనాడు న్యూఢిల్లీ చేరుకుంటుంది.

ఈ మూడవ సోవియట్ చలన చిత్రోత్సవ సందర్భంగా ఏడు ప్రత్యేక వ్యాసాలు వెలువడ అవుతాయి.

ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, మే 18

"భారతదేశానికి రావడం మాకెంతో ఆనందంగా వుంది. అతి ప్రాచీనమైన సంస్కృతి గల దేశానికి వచ్చినందు మాకు తెలుసు. ఆధునిక ప్రపంచంలో కూడా యీ దేశం ఉజ్జ్వలపాత్రను నిర్వహిస్తోంది" అని యు కే యిమ్ రిపబ్లిక్ చలనచిత్ర వ్యవహారాల మంత్రి యస్. యువనోవ్ సోవియట్ చలనచిత్ర ప్రతినిధివర్గ నాయకుడుగా భారత దేశానికి వచ్చిన సందర్భంలో అన్నారు. ఈ ప్రతినిధి వర్గంలో నలుగురు సభ్యులున్నారు. మే 19 వ తేదీన కొత్త ఢిల్లీలోని విజ్ఞాన భవనంలో ప్రారంభ సమయ్యే సోవియట్ చలన చిత్రోత్సవంలో పాల్గొనటమే మా ప్రతినిధి వర్గం వచ్చింది. (ఈ వార్త ఇదివరకు క్లుప్తంగా యిచ్చాం - సం॥) భారత ప్రభుత్వ సమాచార శాఖ డిప్యూటీ మంత్రిణి అయిన శ్రీమతి నందిని శతపతి ఢిల్లీలోని సోవియట్ రాయబార కార్యాలయ చార్జి ఎఫ్ స్ ఎస్. ఐ. స్మిర్నోవ్, సోవియట్ రాయబార కార్యాలయ సాంస్కృతిక సలహాదారు సొకోలోవ్, సోవియట్ ఫిల్మ్ ఎక్స్‌పోర్టు సంస్థ ప్రతినిధి అయిన స్టోల్యారెస్కి మొదలైనవారు, పాలం విమాన నాశ్రయంలో సోవియట్ ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పారు.

సోవియట్ ఫిలిక్రిత్ సమాజ్‌లోనూ ఇవ్వనోవ్, పరితియ చలనచిత్రాలు సోవియట్ యూనియన్‌లో గొప్ప ప్రజాదరణను పొందాయని, అవి సోవియట్ ప్రజలను భారతీయ ప్రజలకు మరింత సన్నిహితులు చేశాయని అన్నారు. ఇప్పుడు సోవియట్ చలనచిత్రోత్సవంలో ప్రదర్శింపబడే చిత్రాలను భారతీయ ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారో చూడాలని తాము ఆతురపడుతున్నామని కూడా ఇవనోవ్ అన్నారు.

ప్రఖ్యాత సోవియట్ చలన చిత్ర దర్శకుడు, మా ప్రతినిధివర్గంలో సభ్యుడు అయిన జి దొసెంకో మాట్లాడుతూ, భారతీయ చలన చిత్రాలలో పుట్టు మానవత మన్ను ఉత్తేజపరచిందని, ఆ ఉత్సాహంతోనే తా మిప్పుడు తమ మొదటి చిత్రమైన "నెర్యోజా"ను యీ చిత్రోత్సవానికి తీసుకు వచ్చినట్లు అన్నారు. ఈ చిత్రంలోని కథా వస్తువు మానవతతో కూడినదే.

ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులుగా వున్న మరొకరు, నటి ఎల్. సొకోలోవా, తమ 40కి పైగా చిత్రాలలో నటించారు, వాటిలో కొన్ని 'ఉక్రయిన్ సుటుంబం,' 'నెర్యోజా,' 'అన్యాయమా నుంచి వచ్చిన ఎకతమేషియన్,' "నొవాయా నిర్మాణ కేంద్రానికి దారి," "ముగుసిన అక్కచెల్లెళ్లు", "అత్తా - అల్లా", "ముగుసిన ముగుసిన" మొదలైనవి. నాల్గవ సభ్యుడు వచ్చేవారంలో భారత దేశానికి వస్తాడు.

భారత ప్రభుత్వ రేడియో, సమాచార శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. కె. నంబియార్ మాట్లాడుతూ యిలా అన్నారు: "భారత దేశంలో మరొక సోవియట్ చలన చిత్రోత్సవము జరుగుతున్నందుకు మా కెంతో సంతోషంగా వుంది. ఈ ఉత్సవంలో ప్రదర్శిస్తున్న ఎక్కువ చిత్రాలను ప్రదర్శించడానికి మేము కృషి చేస్తున్నాము.

"కొత్త ఢిల్లీలో మే 19వ తేదీన ప్రారంభమయే యీ సోవియట్ చలన చిత్రోత్సవం అనంతరం హైదరాబాద్, కలకత్తా, బెంగుళూరు నగరాలకు వెళుతుంది ఈ చలన చిత్రోత్సవం భారతీయులకు సోవియట్ ప్రజల జీవితాన్ని గురించి తెలియజేస్తుంది. ఇరువు దేశాల ప్రజలను మరింత సన్నిహితులను చేస్తుంది.

సైకిల్‌పై దీర్ఘప్రయాణం

విజయవాడ, మే 18

శ్రీకాకుళంజిల్లా దీపుగుపల్లి జాయింట్ కర్షాంగ్రామములు మండి ఆనపల్లి కనకరత్నం, గుప్త శంకరరావు మాష్టరుగా, కిల్లంశెట్టి వేంకటకృష్ణారావు మే 13వ సమాచారం 1 గంటకు బయలుదేరి మే 17న 4.30 నిమిషాలకు విజయవాడ చేరారు. 4 రోజులకు వారు చేసిన ప్రయాణ దూరము 268 మైళ్ళు.

ఐక్యతా విజ్ఞప్తి వింటేనే అదిరిపడే రణదివే

మార్క్సిస్టు పార్టీ నాయకులు కొంతమంది ఏకీకరించి రణదివే. ఐక్యత విజ్ఞప్తి అంటేనే, కంపరమెత్తి పెడిరి పోతుండడం అత్యంత దురదృష్టకరం, తమలో వే ఖ్యాని కొని పోయిన ఒంటెత్తు పోకడలకు-అవి ప్రమాదకరమైన శుద్ధ అవినీతిమైన నిర్ధారణలను దారి తీసినా సరే-ఆశాంతం అంటే పెట్టుకొని వుండకపోతే దగాపడినట్లు భావిస్తారు "రివిజనిస్టులు తమ నిజస్వరూపం ప్రదర్శించారు" అనే శీర్షికతో భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి రాజకీయ తీర్మానంపై మార్క్సిస్టుల పత్రిక పీపుల్స్ డెమొక్రసీ ఈ నెల 7 వ తేదీన రాసిన వాటాన సంపాదకీయం ఈ విషయాన్ని మరొకసారి స్పష్టీకరిస్తున్నది.

రణదివే ఆరోపణలేమిటి?

మొదటిది: ప్రస్తుత సంక్షోభం గురించి భారత కమ్యూనిస్టుపార్టీకి "పట్టు" పరికిలేదనడం. ఇది పూర్తిగా అబద్ధం. దీనిపై ఆయన పైర్యం సహాయాలను ఎవరైనా ఆశ్చర్యం చెందుతారు.

